GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 12-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి జిల్లా, జూన్ 11,క్రైమ్ మిర్రర్** :ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత అమలు, ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ పనులు, సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ,



# ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

- బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మీరు చేసింది ఏమీ లేదు
- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

2లో



# మైలార్‌దేవ్‌పల్లిలో విషాదం

- మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాదం
- కారు చక్రాల కిందపడి బాలుడు మృతి
- కంపెనీ ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

గండిపేట(క్రైం మిర్రర్):



ఆడుకుంటున్న బాలుడిపై నుంచి కారు చక్రాలు వెళ్లడంతో చికిత్స పొందుతూ మృ తి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పల్లె చెరువు ప్రాంతంలో గోబింద్‌రామ్, సోమరి దేవిలు నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు షియంకుమార్ (3) బుధవారం సాయంత్రం ఆడుకుంటున్నాడు. ఇదే సమయంలో స్థానిక విజయ్ నేహా పాలిమర్స్ కంపెనీకి చెందిన కారు( డ్రైవర్ అరవింద్ ) ఒక్కసారిగా దూసుకొచ్చి బాలుడిపైకి వచ్చింది. కారు చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడిన బాలుడిని వెంటనే స్థానికంగా ఉన్న ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందు తూ గురువారం ఉదయం బాలుడు మృతి చెందాడు. బాలుడు కళ్ల ముందే శవమై పడి ఉండటంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. బాలుడి మృతికి విజయ్ నేహా పాలిమర్స్ కంపెనీ నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు, స్థానికులు పెద్ద ఎత్తున కంపెనీ గేటు ముందు ఆందోళనకు దిగారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌తో పాటు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి, వారికి నచ్చజెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామని, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# పొగాకు నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలి

**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**-అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**




**యాదాద్రి జిల్లా, జూన్11,క్రైమ్ మిర్రర్ :** జిల్లాలో పొగాకు నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అనురాగ్ జయంతి, ఐ.ఏ.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. నేడు జిల్లా కలెక్టరేట్, ఐడీఓసీ, రాయగిరి, భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మే 31న నిర్వహించే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన, అమలు మరియు తనిఖీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2026 సంవత్సరానికి ప్రకటించిన “ఉన్మాస్కింగ్ ది అప్పీల్ -- కౌంటరింగ్ నికాటీన్ అండ్ టొబాకో అడిక్షన్ ” అనే అంశానికి అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో కాపా చట్టం--2003 నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, విద్య మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ప్రజా ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు మరియు విద్యాసంస్థల పరిసరాల్లో చట్ట ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి, విద్యాశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులను పొగాకు వ్యసనానికి దూరంగా ఉంచేందుకు సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను లిలిపొగాకు రహిత విద్యాసంస్థలు గా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, నిషేధ బోర్డులు ఏర్పాటు చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మరియు మార్గదర్శకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాను పూర్తిస్థాయిలో పొగాకు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు మరియు ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. జిల్లాలో పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ర్యాలీలు, వాక్‌థాన్‌లు, ఐఈసీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే పొగాకు వ్యసన నిర్మూలన మరియు మానసిక ఆరోగ్య సేవలకు సంబంధించిన టెలి-మానస్ హెల్ప్‌లైన్ 14416 మరియు జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉన్న సేవలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, అదనపు ఎస్పీ, డా. ఎం. మనోహర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి మధుసూదన్ రావు, జిల్లా అగ్నిమాపక అధికారి, డా. వీణ,డా. ఇందిరా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్,ఐ. పద్మ,.జి. ఇస్తారి, డీపీసీ తో పాటు జిల్లాలోని అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆత్మ రక్షణలో శిక్షణ అందిస్తున్న సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్

**ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రతను పెంపొందించే విధంగా శిక్షణ అందివ్వడం అభినందనీయం**

**పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, ఆత్మ రక్షణ పెంపొందించే విధంగా మార్షల్ ఆర్ట్స్ ను శిక్షణ ఇవ్వడం అభినందనీయమని పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ లోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్, బ్లాక్-బి, రోడ్ నెం.1 ఆవరణలో కట్సుకి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే, కుంగ్ఫు, కర్ర సాము, నన్చక్ తదితర ఆత్మరక్షణ విద్యల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరికీ సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజూ ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ఈ శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులను సీతా అయ్యర్ సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆత్మరక్షణ తోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రతను పెంపొందించే విధంగా శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులు ప్రదర్శించిన మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలను వీక్షించిన అతిథులు వారి ప్రతిభను అభినందిస్తూ, ఇటువంటి శిక్షణలు యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరింత మంది చిన్నారులు, యువత, మహిళలు ఈ శిక్షణ తరగతుల్లో చేరి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకొని తమ జీవితంలో ఉపయోగించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్. జీవన్ సూర్య, సీనియర్ మార్షల్ ఆర్ట్స్ ప్రతినిధులు, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# శరవేగంగా కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

- **స్థానిక ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం**
- **రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** మూసి ప్రాంతం నుండి వైష్ణవి ఓవైసిస్, క్రేయాన్స్ హాస్పిటల్ మెయిన్ రోడ్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా కొనసాగుతున్నాయ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా పరిశీలించి, ప్రజల సమస్యను తీర్చటం లో ముందు ఉన్నారన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో సుమారు రూ.4 కోట్ల నిధులు మంజూరై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక నివాసితులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. అయితే గత రెండేళ్లుగా ఈ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోని, ఒక్కసారి కూడా సందర్శించని బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రెడ్డి, ప్రస్తుతం సమీపిస్తున్న రాజకీయ ఎన్నికల నేపథ్యంలో ఆకస్మికంగా ప్రాంతాన్ని సందర్శించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇప్పటికే పనులు ప్రారంభించి వేగంగా అమలు చేస్తున్న సమయంలో, పనుల స్థలాన్ని సందర్శించి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకత్వాన్ని, ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే రాజకీయ అవకాశవాదాన్ని గుర్తించగలరని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది

**కూకట్ పల్లి, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ భవన్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ప్రధానంగా అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి నాయకులు ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇవ్వడం సోచినీయంగా ఉందని, ప్రజల ఆగ్రహానికి గురి కావద్దని హితవుపలికారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ఫ్లై ఓవర్లు, అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణాలు, నాలాల అభివృద్ధి తప్ప కాంగ్రెస్ పార్టీ ఏర్పడి రెండున్నర సంవత్సరాలైనా కూడా ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని, ఆనాడు చేసిన పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు. మూసీ నది ప్రక్షాళన అంటూ గత రెండున్నర ఏళ్ల నుంచి చెప్పడమే తప్ప కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, మహిళకు తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలు చెప్పి ప్రభుత్వం లోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా కూడా ఒక్క హామీ నిలబెట్టుకోలేకపోవడం.. ప్రజల్లో ఆగ్రహానికి గురిచేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజల చేత గట్టి బుద్ధి చెప్పించుకునే రోజు దగ్గరలోనే ఉందని మాధవరం కృష్ణారావు ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారి, ధైర్యం లేక ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేని స్థితిలో కొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారని ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో రాజీనామాలు చేసి తిరిగి గెలవాలని, దీనికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో ఇటువంటి వారికి తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని ఆయన తెలిపారు.



## పాఠశాల మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఒక రోజు శిక్షణ

**ఆత్మకూరు(ఎం),జూన్11/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం) కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ఆత్మకూరు (ఎం)నందు గురువారం రోజు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కొత్త మహా దేవ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజుకు ముందు పాఠశాల వంట గదిని,పాత్రలను మరియు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని, మెనూ ప్రకారం వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని,మరియు వేడి ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వాలని వంట వారు కూడా పరిశుభ్రత పాటించాలని, వంట నిర్వాహకులకు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి,ఆర్పి,ఎండీ మాక్సూద్ అలీ,పద్మ,అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉప్పలపహాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఆకుల బిక్షపతి
- కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా తీగల అశోక్

**ఆత్మకూరు(ఎం),జూన్11/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో బుధవారం రోజు రాత్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం సర్పంచ్ చిన్నం బీరప్ప ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఆకుల బిక్షపతి,ప్రధాన కార్యదర్శిగా తీగల అశోకును,వర్కింగ్ ప్రెసిడెంట్గా కడకంచి యాదయ్యని కార్యకర్తలు అందరూ పాల్గొని వారి సమక్షంలో నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు లోడ యాదయ్య,మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సైరెడ్డి మల్లారెడ్డి,గ్రామ వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆలేరు ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకో

- ప్రజలే బుద్ది చెప్పే టైం వస్తుంది
- బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి

**ఆత్మకూరు(ఎం),జూన్11/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారు. తస్మాత్ జాగ్రత్త! ఒక దేశ కేంద్ర మంత్రిని పట్టుకొని 'దద్దమ్మ' అని విమర్శించే నైతిక హక్కు ఆలేరు ఎమ్మెల్యేకి ఏమాత్రం లేదు.అధికారం చేతిలో ఉంది కదా అని నోటికి వచ్చినట్టు మాట్లాడితే వినడానికి ఆలేరు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరు. కబర్దార్... మీ మాటలను వెనక్కి తీసుకోకపోతే ప్రజా క్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు. మాట్లాడితే కేంద్రంపై ఏడుపేనా?ఫెడరల్ వ్యవస్థలో దేశంలో తెలంగాణకు ఎంత వాటా రావాలో అంతా ఖచ్చితంగా వస్తుంది, తెచ్చుకుంటాం. మరి అంతగా మాట్లాడే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలి.మన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ఆలేరు నియోజకవర్గానికి ఏమన్నా ప్రత్యేక బడ్జెట్ కేటాయించారా? మీ ప్రభుత్వం ఆలేరు అభివృద్ధికి ఏం చేసిందో ముందు చెప్పండి. కేంద్ర మంత్రిని విమర్శించే స్థాయి, అర్హత మీకు లేవు. ఇచ్చిన హామీలు ఏమాయె? ముఖ్యమంత్రిని ప్రశ్నించే దమ్ముందా సోషల్ మీడియాలో రీల్స్ చేయడం ఆపేసి ఒక్కసారి క్షేత్రస్థాయిలోకి వచ్చి రియల్ మాటలు మాట్లాడండి. ఎన్నికల ముందు మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయో ముందు ఆయన్ని ప్రశ్నించండి. మహిళలకు ఇస్తామన్న తులం బంగారం ఏటు పాయె! మహిళా విద్యార్థినిలకు స్కూటీలు ఏమైనాయ్,నిరుద్యోగ భృతి ఇచ్చారా!



వృద్ధులకు, చేతివృత్తుల వారికి ఇస్తామన్న 4,000 రూపాయల పెన్షన్ యేటు పాయె! మహిళల ఖాతాల్లో వేస్తామన్న 2,500 రూపాయలు ఎటు పాయె రైతులకు,పాడి రైతులకు ఇవ్వాల్సిన మదర్ డైరీ పాల బిల్లులు ఎటు పాయె హెచ్చరిక:హామీలు ఏమి అమలు చేయలే కానీ ఆలేరు నియోజకవర్గంలో మట్టి మాఫియా,క్రషర్ మాఫియా,భూ కబ్జాలు,ఊరికి పది బెల్ట్ షాపులు ఇది మీ పాలనలో నడుస్తుంది. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, డైవర్షన్ రాజకీయాల కోసం కేంద్రంపై, కేంద్ర మంత్రులపై బురదజల్లడం మానుకోండి. ఇప్పటికైనా రీల్స్ హంగామా పక్కన పెట్టి, ఆలేరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంపై దృష్టి పెట్టండి. లేదంటే ప్రజలే మీ అహంకారానికి బుద్ధి చెప్తారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీద బిజెపి మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి క్షమాపణ చెప్పాలి లేని పక్షంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మీ క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం.బీర్ల ఐలయ్య నిన్ను ఆలేరు నియోజకవర్గంలో ఎక్కడ కూడా తిరుగనీయం అంటున్న బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి.

## ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై ఆలేరు నియోజకవర్గ స్థాయి బీఎల్ఏల అవగాహన, శిక్షణ సదస్సులో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్11/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బీఎల్ఏల అవగాహన మరియు శిక్షణ సదస్సు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్షులు, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సచిన్ సావంత్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్,మాజీ మంత్రివర్యులు బసవరాజు సారయ్య హాజరైయ్యారు.ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరియు ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల(బిఎల్ఎల) పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత ముందుకు




తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ సదస్సులో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో బీఎల్ఏలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు 3-6 ఏళ్ల పిల్లలను పంపండి: సిడిపిఓ జయప్రద పిలుపు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని అర్బన్-2 సెక్టార్, 27వ వార్డులో అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ జయప్రద ముఖ్య అతిథిగా హాజరుకాగా, 27వ వార్డు కౌన్సిలర్ జుంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, 44వ వార్డు కౌన్సిలర్ అవారి పవిత్ర శివ కేశరి బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ జయప్రద మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుండి అంగన్వాడీ కేంద్రాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పని చేస్తాయని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు అన్నప్రాసన నిర్వహించారు. అలాగే, గర్భిణీలను పరీక్షించి వారి ఎత్తు, బరువులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అనంతరం లబ్ధిదారులకు టిహెచ్ఆర్ (౧=)



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మమత, ఆర్‌పిఎం జ్యోతి, ఏఎన్ఎం రాధ, ఆశ వర్కర్ రమ్య, అంగన్వాడీ టీచర్లు శ్రీలత, గంగాభవాని మరియు స్థానిక తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# పెనుకొండ లో క్రీడాకారులు, ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం



**శ్రీ సత్య సాయి జిల్లా, జూన్ 11(క్రైమ్ మిర్రర్):** పెనుకొండ పట్టణంలోని అఫీషియల్ క్లబ్ ఘనగిరి లలిత కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, అలాగే పెనుకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి సవితమ్మ , వారి కృషి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అఫీషియల్ క్లబ్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# మల్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మల్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు., అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.




# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి
- వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలి
- డాక్టర్ ఇర్ఫాన్ ఆక్షన్‌ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్

**ఆత్మకూరు(ఎం),జూన్ 1/క్రైమ్ మిర్రర్:** పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా భావించాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి టి. నాగిరెడ్డి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వెటర్నరీ శాఖ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్డీవో టి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పీవీ రమణారెడ్డి, జిల్లా వెటర్నరీ అండ్ అనిమల్ అస్బెండరీ అధికారి డాక్టర్ కె. రమేష్ లు మాట్లాడుతూ వ్యవసాయరంగంలో రసాయనాలను క్రమంగా తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడటం చేయడం అవసరమని అన్నారు.రోజు రోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోవడం బాధాకరమని ప్లాస్టిక్ సంచులు, కవర్లు వాడిన తర్వాత గడ్డిలో వేయడం వల్ల పశువులు, మూగ జీవాలు తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుంది అని అన్నారు. ముఖ్యంగా రసాయనాల నియంత్రణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ప్రతీ ఒక్కరు భాద్యతగా తీసుకోవాలని అన్నారు. ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల




వల్ల ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం ఉంటుందని తద్వారా ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. పర్యావరణ మార్పుల వల్ల భూమి వేడెక్కడం, భూగర్భ జలాలు అడుగంటడం, అడవులు క్రమంగా తగ్గిపోవడం వంటి పరిస్థితులను చూస్తున్నామని భవిష్యత్ చాల ప్రమాదకరంగా ఉంటుందని ఇందుకోసం ప్రతిఒక్కరు సామాజిక భాద్యతగా పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడుకోవాలని అన్నారు. ఇందుకోసం ఆక్షన్ ఎయిడ్ పని చేస్తున్న ప్రాంతాలలో గ్రామ స్థాయి నుండి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ఎల్ఆర్పీ ప్రతినిధులు వివిధ సంస్థల నాయకులు బట్టు రామచంద్రయ్య, కె. శ్రీశైలం, వినోద్, ఎల్ఆర్పీ ప్రతినిధులు జె. కవిత. టి. చంద్రకళ, అనూష, శిరీష, ప్రసంగించగా యాభై మంది పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చొరవతో అంగన్వాడీ పోస్టుల భర్తీ

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మంత్రి ధనసరి సీతక్క కృషి,చొరవతో రాష్ట్రంలో దశాబ్ద కాలంగా ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసినట్లు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి కాలనీ గ్రామంలో పునరుద్ధరించిన అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు అంగన్వాడీ టీచర్లతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసిందని త్వరలోనే అంగన్వాడి కేంద్రాల ఆయా పోస్టులను తమ ప్రభుత్వం భర్తీ చేస్తుందని తెలిపారు.మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టితో ఐసిడిఎస్ లో మరిన్ని పథకాలు సేవా కార్యక్రమాలు రాబోతున్నాయని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో మునుపెన్నడూ లేనివిధంగా మంత్రి సీతక్క సహకారంతో అంగన్వాడీలు ఆధునికరించబడుతున్నాయని సాంబశివరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాల బాలికలకు



ప్రభుత్వం నుంచి అందించే మెనూ పౌష్టికాహారాన్ని సమర్థవంతంగా అందించాలని స్థానిక అంగన్వాడీ టీచర్లకి ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, స్థానిక అంగన్వాడి టీచర్ లక్కీ సుమలత,జక్క వజ్రం స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్.మైనుద్దీన్, ధూళిపాల బాలకృష్ణ,డబ్బుల లక్ష్మయ్య,దొడ్డ భాస్కర్ స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్లపై వర్షపు నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలి : మాధరి రమేష్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వర్షాకాలం నేపథ్యంలో వర్షం సమయంలో ఎక్కడెక్కడ రోడ్లపై నీరు నిల్వ ఉంటుందో ఆ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మరియు హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త మాదరి రమేష్, విజయకుమార్. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జిహెచ్ఎంసి 58,60వ డివిజన్లో పరిధిలోని బాలాపూర్ చౌరస్తా, విశాల్ మార్ట్, చందనం చెరువు, ఎస్వైఆర్ కన్వెన్షన్ పరిసర ప్రాంతాలలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందని, వర్షాల నేపథ్యంలో రోడ్లపై నీరు నిలువతో వానదారులకు మరియు పాదచారులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పర్యటించడం జరిగిందని, రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు మాధరి రమేష్ తెలిపారు.



# కరాటే ఆత్మరక్షణకు ఎంతో దోహదపడుతుంది : దేవరకొండ సీఐ వెంకటరెడ్డి

- దేవరకొండ లో ఘనంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్....
- ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం...
- శ్రీను కరాటే మాస్టర్ నేతృత్వంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్ట్...
- ముఖ్య అతిథులుగా దేవరకొండ సీఐ వెంకటరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వాడిత్య రమేష్ నాయక్...

**దేవరకొండ టౌన్ జూన్ 11 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణం ఫంక్షన్ హాల్ లో జే కే ఏ షోటోకన్ ఇండియా అసోసియేషన్ దేవరకొండ కరాటే మాస్టర్ శ్రీను వారిచే ఆర్ కె సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ ప్రధానోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంకు ముఖ్య అతిదులుగా బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్, స్థానిక సీఐ వెంకటరెడ్డి, ఎస్సై రాజు, ఎక్సజ్ ఎస్సై నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా విచ్చేసారు.తెలంగాణ, ఆంధ్ర చీఫ్ ఎగ్జామినేర్ రాపోలు సుదర్శన్ వారి సమక్షంలో ఈ యొక్క బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అధ్యంతం చూపారులను ఆకర్శించింది. ఈ సందర్భంగా దేవరకొండ సీఐ వెంకటరెడ్డి విద్యార్థుల ఉద్దేశించి కరాటే అనేది ఆత్మ రక్షనే కాకుండా క్రమశిక్షణ, ఏకగ్రత, మానసికస్తర్యం పెంపోందిస్తాయి కానీ నేర్చుకున్న విద్యార్థులు విద్యను తప్పుగా వాడకూడదని చెప్పి విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బెల్ట్ ప్రధానం చేసారు. బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ మాట్లాడుతూ.. కరాటే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వారు కరాటేలో మెలుకువలు నేర్చుకొని ఈ యొక్క నియోజకవర్గంకు మంచి గుర్తింపు రావాలని కోరుకుంటు కరాటే స్టూడెంట్స్ కు వారి ప్రాక్టీస్ చేసుకోవాడికి కరాటే కిట్స్ కోసం నా నుండి సహాయ సహకారం ఉంటుంది అని తెలియజేశారు, అదే



విధంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఆర్కే ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముత్యాల రవి, జర్నలిస్ట్ ముసిని అంజన్, మాస్టర్ నాగరాజు ఫౌండేషన్ ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్ ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఇరగడిండ్ల రామకృష్ణ, చంద్రకళ,గుండాల వెంకట్, డాన్స్ మాస్టర్ జగన్, కబడ్డీ కోచ్ చరణ్, కొండ ప్రేమ్ కుమార్, సైదులు మాస్టర్ సంధ్య మాస్టర్ వెంకటేష్ మాస్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పున్న రామకృష్ణ ముఖ్య అతిధులకు, సభ్యులకు తల్లితండ్రులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ కేంద్రంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో రాష్ట్ర నాయకులు ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చెర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి విద్యార్థి నాయకుల చేరికలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీఎస్పీ పార్టీలలో చురుకుగా పనిచేసిన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు వంద మందికి పైగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి వచ్చిన వివిధ సంఘాల విద్యార్థి నాయకులకు గులాబీ కండువాలు కప్పి.. గోలి శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందునే యువత బీఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, కే సీ ఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేసిన విధానాన్ని చూసిన విద్యార్థులు, మేధావులు, ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలు విధానాన్ని చూసి, మళ్ళీ కే సీ ఆర్ ప్రభుత్వమే రావాలన్న ఆకాంక్షతో పార్టీలో చేరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు విద్యార్థి నాయకులు చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. యువ కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి గట్టిపునాదులు అని తెలియ జేశారు. ఈ



కార్యక్రమంలో వెల్దండ మండల పార్టీ అధ్యక్షులు పుట్ట రామ్ రెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నాగులు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ పవన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,ఉప సర్పంచ్ నర్సింహా, కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్ సైదులు, శ్రీను, మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు షాహిద్, తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, ముక్రం ఖాన్, సురేష్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, అంజి మాస్టార్, ప్రవీన్, రమేష్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు రమేష్, కృష్ణ, సురేష్, రమేష్, బాలరాజు, ఉప సర్పంచ్ కొండల్, లాలయ్య, రాజు, చంటి, మల్లేష్, మల్లేష్, రాజు, తరుణ్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిటుక వ్యాధిపై అవగాహన, పశువైద్య అధికారుల తనిఖీ..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని జిల్లా అధికారి డాక్టర్ బి. ప్రకాష్ తనిఖీ చేశారు. గొర్రెలు, మేకల్లో వచ్చే ఎంటెరోటాక్సేమియా (చిటుక వ్యాధి) నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యాధి కారణం: వర్షాకాలంలో లేత గడ్డిని ఎక్కువగా తినడం వల్ల ప్రేగులలో బ్యాక్టీరియా పెరిగి ఈ వ్యాధి వస్తుంది. ముఖ్య లక్షణం: ఎటువంటి లక్షణాలు కనిపించకుండానే పశువులు అకస్మాత్తుగా చనిపోతాయి. జాగ్రత్తలు: పశువులకు



పచ్చిగడ్డితో పాటు ఎండుగడ్డిని మేపాలి. వ్యాధి సీజన్ రాకముందే 14 రోజుల ముందుగా లేదా ప్రతి 4 నెలలకు ఒకసారి టీకాలు వేయించాలని అధికారులు సూచించారు. పాల్గొన్నవారు: పశువైద్యురాలు డా. మనీషా పటేల్, సర్పంచ్ జంగ భూలక్ష్మి దేవేందర్, ఇతర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. టీకాలు ప్రభుత్వం మరియు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని రైతులు తప్పనిసరిగా వేయించుకోవాలని కోరారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై గురువారం ఎర్రమంజిల్ జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి , ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. సీతమ్మసాగర్, సీతారామ ప్రాజెక్టులతో పాటు జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన ప్రయోజనాలు అందిస్తామని చెప్పారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల విడుదల వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రాజెక్టుల పూర్తి దిశగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా భవిష్యత్తును మార్చే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందని, పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించడంతో పాటు పాత ఆయకట్టును స్థిరీకరించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, సాగునీటి విస్తరణే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రధాన లక్ష్యాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. రైతుల అభ్యున్నతి కోసం అవసరమైన ప్రతి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఈనెల 21న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం కరపత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర కార్యదర్శి చిన్నారి హాస్పిటల్ అధినేత కే వి కృష్ణారావు తో కలిసి తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు 25 వేల పెన్షన్ మరియు గౌరవం కోసం జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నక్క మహేష్, చందర్ నాయక్, మీసాల మహేష్ పాల్గొన్నారు.



## నాణ్యతతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం అర్హత కలిగిన ప్రతి రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.దఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.



# వర్షపు నీటిని ఒడిసి పట్టండి

**ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించండి- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు**

**క్రైమ్ మిర్రర్, నల్లగొండ జిల్లా బ్యూరో చీఫ్:** ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో నీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వర్షం ద్వారా కురిసిన నీటిని వడిసిపట్టాలని, అంతేకాక ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జల శక్తి అభియాన్ కింద జల్ సంచాయ్, జన్ భాగీదారి ప్రచార కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాల మైదానం నుండి నిర్వహించిన బైక్ ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నినో వల్ల ఈ సంవత్సరం వర్షాలు నిరంతరం కురిసే అవకాశం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారని, అవసరం ఉన్నప్పుడు వర్షం రాకపోవడం, అవసరం లేనప్పుడు రావడం వంటి పరిస్థితులు నెలకొంటాయని , దీనిని దృష్టిలో ఉంచుకొని వర్షం కురిసినప్పుడు వాన నీటిని వడిసిపటాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఇంటింటికి ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు కూడా నిర్మించుకోవాలని తెలిపారు. అలాగే జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల్లో కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని, ఎక్కడైనా కమ్యూనిటీ సోక్ పిట్లు మంజూరు కానట్లయితే తక్షణమే వాటిని మంజూరు చేసి కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని డి ఆర్ డి ఓ ను ఆదేశించారు. అలాగే ప్రతి ఒక్కరూ నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వాడుకోవాలని, ప్రత్యేకించి మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలో సరఫరా చేస్తున్న తాగునీటిని వృధా చేయకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అవగాహన




కల్పించాలన్నారు. సమయం ప్రకారం తాగునీటిని సరఫరా చేస్తున్నందున నీరు వృధా బయటికి పోకుండా నల్లాలు బిగించాలని, ఎట్టి పరిస్థితులలో నీటిని వృధా చేయవద్దని అన్నారు .ఆగస్టు మొదటి వారం వరకు జల్ సంచాయ్, జన్ భాగీదారి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, జిల్లాలో అందరి సహకారంతో నీటి కొరత లేకుండా వాన నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఈ విషయంపై మండల స్థాయిలో పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి వాన నీటి సంరక్షణ కట్టడాలు, ప్రత్యేకించి కమ్యూనిటీ సోక్ పిట్లు, వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలు, ఇంకుడు గుంతలపై దృష్టి సారించాలని, ఈ అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని వాన నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం నల్గొండ జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**క్రైమ్ మిర్రర్, నల్గొండ జిల్లా బ్యూరో చీఫ్:** సుమారు 14,500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించనున్న హ్యాం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం ఈ నెల 17 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, కనగల్ వస్తున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి రాకకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న హ్యాం రోడ్ల పైలాన్, బహిరంగ సభ నిర్వహించే ప్రదేశం,బహిరంగ సభకు ఏర్పాట్లు, ఇతర ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. హ్యాం రోడ్లతోపాటు, మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చే ఇక్కడ నుండే శంకుస్థాపనలు నిర్వహించే విషయమై సమావేశంలో మంత్రి అధికారులతో చర్చించారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి తో ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం చేయించి ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటున్నందున అవకాశం ఉంటే దేవాలయ ఆధునికరణ పనులకు కూడా ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు. శిలాఫలకం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించాలని కోరారు. అనంతరం హ్యాం రోడ్ల శంకుస్థాపన, బహిరంగ సభకు హాజరయ్యే విధంగా ప్రాథమికంగా ఏర్పాట్లు చేసేలా మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. అంతేకాక సభకు హాజరయ్యే ప్రజల కోసం టెంట్లు, కుర్చీలు, తాగునీరు, ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ , జిల్లా అధికారులతో కలిసి గురువారమే కనగల్ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు,హ్యాం రోడ్ల శంకుస్థాపనకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, అలాగే పైలాన్ ఏర్పాటు చేసే స్థలం , బందోబస్తుతో సహా పరిశీలించి నట్లు వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి,డి ఈ గణేష్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమావేశంలో ఉన్నారు .



# ఆలయాల్లో హక్కుల కోసం కుమ్మర్ల కోసం ఆందోళన!

**క్రైమ్ మిర్రర్, నాగర్ కర్నూల్ జిల్లా:** ఉప్పునూతల మండలం లత్తిపూర్ గ్రామంలోని శ్రీ కట్ట మైసమ్మ దేవస్థానంలో తరతరాలుగా పూజారులుగా కొనసాగుతున్న కుమ్మర్ల హక్కులను పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆలయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కుమ్మర్లను పక్కనపెట్టి ఇతరులను పూజారులుగా నియమించే ప్రయత్నాలను నిలిపివేయాలని సంఘ నాయకులు కోరారు.

### డిండి ప్రాజెక్టు సమీపంలో నిరసన

డిండి ప్రాజెక్టును ఆనుకుని ఉన్న కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో దశాబ్దాలుగా పూజారులుగా సేవలందిస్తున్న కుమ్మర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రాష్ట్ర కుమ్మర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు, స్థానిక కుమ్మరి కుటుంబాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. తర్వాత ఆలయం ముందు ఉన్న రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కొంతసేపు డిండి మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

### 1947 నుంచి కుమ్మర్లే పూజారులు

ఈ సందర్భంగా మాట్లాడిన ఏడుకొండల వెంకటేశం, కట్ట మైసమ్మ ఆలయంలో 1947 సంవత్సరం నుంచి కుమ్మరి వర్గానికి చెందిన కుటుంబాలే పూజారులుగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం నుంచి అభివృద్ధి వరకు కుమ్మర్ల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. అలాగే ఆలయ నిర్వహణ కోసం ప్రత్యేక ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నట్లు చెప్పారు. తరతరాలుగా అమ్మవారికి సేవ చేస్తున్న కుటుంబాలను ఇప్పుడు పూజారి బాధ్యతల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతుండటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎండోమెంట్స్ పరిధిలోకి వచ్చిన తర్వాత వివాదం

ఇటీవల ఆలయం ఎండోమెంట్స్ శాఖ పరిధిలోకి వచ్చిన తర్వాత కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం కుమ్మర్లను పూజారి బాధ్యతల నుంచి తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారని వెంకటేశం ఆరోపించారు. సంప్రదాయ హక్కులను దెబ్బతీసే విధంగా






వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ అంశంపై ప్రభుత్వం, ఎండోమెంట్స్ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామదేవత ఆలయాల్లో తరతరాలుగా పూజారులుగా సేవలందిస్తున్న కుమ్మర్ల హక్కులను చట్టపరంగా రక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

### గ్రామదేవత ఆలయాల్లో సంప్రదాయం కొనసాగాలి

రాష్ట్రంలోని అనేక గ్రామదేవత ఆలయాల్లో కుమ్మర్లు పూజారులుగా కొనసాగుతున్నారని సంఘ నాయకులు తెలిపారు. పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. కుమ్మర్ల వతన్ ఉన్న ఆలయాల్లో వారికి పూజారులుగా కొనసాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఎమ్మెల్యే హామీతో ముగిసిన దీక్ష

నిరసన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించినట్లు ఏడుకొండల వెంకటేశం తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, కుమ్మర్లకు అన్యాయం జరగకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని చెప్పారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో పాటు అధికారులు కూడా చర్చలకు సిద్ధమవడంతో నిరసన దీక్షను విరమించినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత్ రావు, రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన సుమారు 600 మంది కుమ్మరి సామాజిక వర్గ సభ్యులు హాజరై తమ మద్దతు తెలిపారు. కుమ్మర్ల సంప్రదాయ హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని సంఘ నాయకులు స్పష్టం చేశారు.

# ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మంగపేట మండల ప్రింట్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షునిగా కటుకూరి సాంబాశివ రావు (నవ తెలంగాణ ), ప్రధాన కార్యదర్శిగా ఇప్పలపల్లి రమేష్ (వి 6 వెలుగు ), ఉపాధ్యక్షులు గా జానపట్ల జయరాజు (తెలంగాణ క్రాంతి ), కోశాధికారి గా ఉగ్గుమల్ల గణేష్ (కానుక ), ప్రచార కార్యదర్శి గా తాళ్లూరి మధుకర్ (ప్రజాపక్షం )గౌరవ సలహా దారులు గా



ధర్మపురి శ్రీనివాస్ (సాక్షి ), పోలసాని శ్రీనివాస్ రెడ్డి (విశాల తెలంగాణ ), ఈసంపల్లి సురేందర్ (డిడి 9వార్త ), మైపా శంకర్ (పీపుల్స్ ఎంకౌంటర్ ), పరికి శ్రీనివాస్ (ఆర్గాన్ న్యూస్ )లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికైన వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల సాధన కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు స్నేహ కుమార్, గడ్డం ప్రశాంత్, అజరుద్దీన్, యాసం హరీష్, కోడెం నరేష్, బోడ ప్రవీణ్, చిట్యాల రాజశేఖర్,అచ్చ మహేష్, నూతి వెంకటేశ్వర్లు, సామల సాంబాశివ రావు, గుగ్గిళ సురేష్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు

- సింగరేణి అధికారులతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ పరిశీలన
- త్వరలోనే వార్డుల్లో 'స్పెషల్ డ్రైవ్'



**రామకృష్ణాపూర్ జూన్ 11 (క్రైమ్ మిర్రర్):** వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ 17వ వార్డులోని డ్రైనేజీ కాలువలను మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి-రాజా రమేష్ అధికారులతో కలిసి పరిశీలించారు.వార్డులోని డ్రైనేజీ సమస్యలపై ఇటీవల ఆమె సింగరేణి జనరల్ మేనేజర్ రాధాకృష్ణను కలిసి వివరించగా,ఆయన సానుకూలంగా స్పందించారు.జీఎం ఆదేశాల మేరకు గురువారం మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి సింగరేణి ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీల పరిస్థితిని నిశితంగా పరిశీలించారు.ఎక్కడా నీటి నిల్వలు ఏర్పడకుండా తక్షణమే చైన్ జేసీబీ సహాయంతో పూడికతీత పనులు చేపట్టి,శుభ్రం చేయాలని అధికారులు నిర్ణయించారు.వర్షాకాలంలో స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో సింగరేణి, మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడ సైడ్ డ్రైనేజ్ పనులను చేపడుతామని ఆమె వెల్లడించారు.త్వరలోనే మున్సిపాలిటీలో 'స్పెషల్ డ్రైవ్' కార్యక్రమాన్ని ప్రారంభించి,అధికారులతో కలిసి ప్రతి వార్డులోనూ పర్యటించి సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ మారుతి ప్రసాద్,అసిస్టెంట్ ఇంజనీర్ అశృత్,సింగరేణి ఇంజనీర్ రాజిరెడ్డి,స్థానిక నాయకులు లక్కిరెడ్డి బాపు, రమిడి లక్ష్మీకాంత్,రవి కుమార్,భాను,కల్పన, సౌజన్య వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నవారు మల్లారెడ్డి కృషితోనే రోడ్ల అభివృద్ధికి నిధుల మంజూరు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ 57వ డివిజన్లో సిసి రోడ్ల నిర్మాణానికి జిహెచ్ఎంసి సాధారణ నిధులతో మంజూరైన నిధులతో చేపట్టే పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి తో కాలనీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యటించడం జరిగింది. కాలనీ లోని రోడ్ల పరిస్థితిపై నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కేఎల్ఆర్ ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెల్లి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించారని అందుకుగాను కాలనీ అసోసియేషన్ తరపున నవర్ మల్లారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# ఎంఐఎంకు కీలక బాధ్యతలు అప్పగించిన ఓవైసీ..!!

- భూపాలపల్లి జిల్లా బీఎల్ఏ-1గా గులాం అహ్మద్ హుస్సేన్ బాధ్యతలు
- ఓటర్ మ్యాపింగ్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తాం
- పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి కృతజ్ఞతలు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహణ కోసం ఏఐఎంఐఎం పార్టీ తరఫున జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఎల్ఏ-1 (బూత్ లెవల్ ఏజెంట్-1) గా కరీంనగర్ ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ హైకమాండ్ జారీ చేసిన బీఎల్ఏ-1 నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించి ఎంఐఎం పార్టీ తరఫున బీఎల్ఏ-1గా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్‌లలో పార్టీ తరఫున బీఎల్ఏ-2 ప్రతినిధులను కూడా హైకమాండ్ ఆదేశాల మేరకు నియమించనున్నట్లు వెల్లడించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు పకడ్బందీగా పాల్గొని ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు.

# వీధి కుక్కల జనాభా నియంత్రణకు చర్యలు

- ఏబీసీ కేంద్రాన్ని పరిశీలించిన మేయర్ మధుకర్



**మంచిర్యాల జూన్ 11 (క్రైమ్ మిర్రర్):** నగరంలో వీధి కుక్కల జనాభా నియంత్రణకు మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపడుతోంది. స్థానిక ఆండాలమ్మ కాలనీ డంప్‌యార్డు వద్ద కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏబీసీ కేంద్రాన్ని గురువారం మేయర్ దర్ని మధుకర్ పరిశీలించారు. డిప్యూటీ మేయర్ సళ్ళ రమ్య మహేష్, కమిషనర్ జి.అన్వేష్‌తో కలిసి కేంద్రం పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హైటెక్ సిటీ ప్రాంతం నుంచి తీసుకొచ్చిన వీధి కుక్కలకు నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను పరిశీలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్సల విధానం, కేంద్రం నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీధి కుక్కలకు ఇక్కడే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా వాటి జనాభాను నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రాజ్‌కుమార్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 17న సీఎం రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**క్రైమ్ మిర్రర్, నల్లగొండ జిల్లా బ్యూరోచీఫ్:** ఈనెల 17న ముఖ్య మంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు రానున్నందున పర్యటన ఏర్పాట్ల విషయమై గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ లు సంబంధిత శాఖల అధికారులతో కలిసి నల్గొండ జిల్లా, కనగల్ సమీపంలో ఏర్పాట్లను పరిశీలించారు.కనగల్ వద్ద సుమారు 14,500 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా, అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై, బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లు, హ్యాం రోడ్ల పైలాన్ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు.ముందుగా కనగల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల సమీపంలో వెనకవైపు ఉన్న స్థలాన్ని బహిరంగ సభ కోసం పరిశీలించారు. అంతేకాక గోదాం పక్కన దేవరకొండ రోడ్డు వద్ద హ్యాం రోడ్ పైలాన్ ఏర్పాటు కై పరిశీలించారు. దీంతోపాటు, బహిరంగ సభ స్థలాన్ని,వాహనాల పార్కింగ్ స్థలాన్ని, అలాగే హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. దీంతోపాటు, చెట్ల చెన్నారం వద్ద హెలిప్యాడ్ కు,ధర్వేశిపురం వద్ద కూడా హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు. ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం, బహిరంగ సభ,హ్యాం రోడ్ల పైలాన్ హెలిపాడు స్థలాలపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి దృష్టి తీసుకు వెల్లిన తర్వాత బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులు ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీతో కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ తో పాటు, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ దర్శనం ఉన్నందున అక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాల మళ్లింపు వంటి వాటిపై కూడా చర్చించారు. బహిరంగ సభ వేదిక, టెంట్లు, కుర్చీలు, అలాగే భారీకేడ్లు ,సభాస్థలి, పైలాన్ నిర్మాణం తదిత అంశాలపై కలెక్టర్ ,ఎస్పీలు పరిశీలించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి ,డి ఈ గణేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ 40 రోజుల కార్యక్రమం

**చండూరు,క్రైమ్ మిర్రర్:** చండూరు మండలంలోని చామలపల్లి గ్రామంలో గుండెల శ్రవణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ గారి అధ్యక్షతన గో టు విలేజ్ 40 డేస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా మాదిగ జాతి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధించి పెట్టడం జరిగిందన్నారు.ఆ మహనీయుడు సాధించిపెట్టిన వర్గీకరణ ఫలాలను వృధా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాదిగ యువకుల పైన పెద్దల పైన ఉందని తెలియజేశారు. ఇకనుండి మాదిగలలో చదువుకునేటటువంటి విద్యార్థులని డ్రాప్ అవుట్ కాకుండా చూసుకోవాలి లిమంచి నాణ్యమైన విద్యను అందించాలి ఇంటర్ డిగ్రీలు చదువుతున్న విద్యార్థులు చదువులు ఆపకుండా కష్టపడి చదువుకొని వర్గీకరణ ఫలాలను పొందాలని తెలియజేశారు. ఈ వర్గీకరణ ఫలాలు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల శ్రమ ఎంతోమంది మాదిగలు సుమారు 12 మంది బలిదానాల వల్ల ఫలితంగా వచ్చిన వర్గీకరణ ఫలాలు వృధా కాకూడదని అన్నారు.ప్రతి గ్రామంలో చదువుకునే విద్యార్థులు కోసం లైబ్రరీలు ఏర్పాటు చేసుకొని పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సద్వినియోగపరచుకోవడం వలన మాదిగ యువకులు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో మన జాతిని అభివృద్ధి పథంలో నడిపించే అవకాశాలు మెండుగా ఉంటాయని తెలియజేశారు మాదిగ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న ఉన్నత చదువులు చదివినటువంటి విద్యావంతులకు ఉద్యోగాలు రావాలన్న ఉద్యోగాలు పొందినటువంటి మాదిగలు ఆర్థిక పరిపుష్టత పొందినట్లయితే రాజకీయాలు శాసించడం చాలా సులువు అవుతాది కాబట్టి కష్టపడి చదివి ఒరిగిన ఫలాలను అనుభవించాలని పిలుపునిచ్చారు. మాదిగల అభివృద్ధి కోసం మందకృష్ణ మాదిగ గారు భవిష్యత్తులో జరుపబోయే ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం మాదిగ జాతి యావత్తు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు మాదిగ ఉద్యమం బలంగా ఉంటే మాదిగ జాతికి ధైర్యం ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా నిర్మించుకొని ప్రతి సంవత్సరం జూలై 7వ తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మరియు మందకృష్ణ మాదిగ గారి పుట్టినరోజునే ఘనంగా ఒక జాతర లాగా ప్రతి గ్రామంలోని మాదిగలు రాజకీయ పార్టీలకు అతీతంగా జరుపుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చామల పెల్లి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎంపిక చేసుకోవడం జరిగింది.దఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జిల్లా కోటేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు,కలకొండ రమేష్ మాదిగ, ,ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి మహేందర్ మాదిగ, కార్యదర్శి మంగళపల్లి శేఖర్ మాదిగ, సాంస్కృతిక కార్యదర్శి జిల్లా శివకుమార్ మాదిగ, సహాయ కార్యదర్శి కలకొండ యాలాద్రి మాదిగ, ప్రచార కార్యదర్శి గుండెల ప్రశాంత్ మాదిగ



# తెలంగాణ పోలీస్ అకాడమీలో ఆధునిక సదుపాయాల విస్తరణ



**ఉద్యోగుల సంక్షేమానికి మరిన్ని అడుగులు**

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ పోలీస్ అకాడమీలో గురువారం పలు అభివృద్ధి పనులను అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ ప్రారంభించారు. ఉద్యోగులు, శిక్షణార్థులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు మరో మైలురాయి చేరింది. ఆధునిక సదుపాయాల కల్పనతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు వినూత్న కార్యక్రమాలు అమలవుతున్నాయి.

**నూతన ఆర్‌టిసి బస్టాప్ ఏర్పాటు...**

ఈ క్రమంలో అకాడమీ ప్రధాన ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన ఆర్‌టిసి బస్ స్టాప్‌ను డైరెక్టర్ అభిలాష బిష్ట్ ప్రారంభించారు. డైరెక్టర్ ముషీరాబాద్ డిపో అధికారులతో మాట్లాడి ప్రత్యేక బస్ సౌకర్యం కల్పించారు. ఉద్యోగులు, శిక్షణార్థులు, కుటుంబ సభ్యులు, అకాడమీని సందర్శించే అతిథులు మరింత సౌకర్యవంతంగా ప్రజా రవాణా సేవలను వినియోగించుకునేందుకు ఈ బస్ స్టాప్ ఉపయోగపడు తుందన్నారు. ఉదయం, సాయంత్రం మూడు నుంచి నాలుగు ట్రిప్పు బస్సులు వచ్చే ఏర్పాట్లు చేశారు. వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితుల నుంచి రక్షణ కల్పించేలా ఆధునిక నమూనాలో ఈ బస్‌స్టాప్‌ను నిర్మించామన్నారు. ముషీరాబాద్ డిపో మేనేజర్ రఘు సహకారాన్ని డైరెక్టర్ అభినందించారు.

**నూతన ఫుట్ బాల్ గ్రౌండ్ స్టేజ్ ప్రారంభం...**

అకాడమీలోని ఫుట్ బాల్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన స్టేజ్‌ను డైరెక్టర్ ప్రారంభించారు. ఈ వేదిక ద్వారా అకాడమీలో నిర్వహించే పరేడ్లు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

**చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్ 2026 ముగింపు...**

అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ దాదాపు 142 మంది పాల్గొని వేసవి సెలవులను సద్వినియోగం చేసుకున్నారని



ఏప్రిల్ 28వ తేదీ మొదలు అయి జూన్ 6 వరకు 33 రోజుల సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. పిల్లలు యోగా, చెస్, కంప్యూటర్, ఆర్ట్స్, డాన్స్, ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, డ్రాయింగ్ తదితర అంశాలను నేర్చుకున్నారని డైరెక్టర్ తెలిపారు. వారికి బెస్ట్ ప్రాక్టీసెస్ చేసిన వారికి పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కృష్ణ ఆర్ఐ ఇంచార్జీగా ఉన్నారన్నారు.

**తరంగ జ్యోతి జ్ఞాన వికాసానికి వేదిక...**

ఉద్యోగులు, శిక్షణార్థులు, కుటుంబ సభ్యుల వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానాభివృద్ధి, సాహిత్యాభిరుచి, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు అకాడమీలో తరంగ జ్యోతి కార్యక్రమం కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పిల్లలు 40 మంది వరకు ప్రతి రోజు సాయంత్రం ఇంగ్లీష్, మ్యాథ్స్, చెస్, కంప్యూటర్, సైన్స్, సబ్జెక్టులలో ప్రత్యేక తరగతులు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నుంచి ఆర్ఐ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేదిక ద్వారా సాహిత్య, సాంస్కృతిక, విద్యా, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డి.మురళీధర్, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగేశ్వరరావు, వేముల శ్రీనివాసరావు, రాంబాబు, డిఎస్‌పిలు సతీష్, శ్రీనివాసరావు, తిరుపతి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**

**కుత్బుల్లాపూర్, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నర్సారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జూన్ 11 (క్రైమ్ మిర్రర్) :** కాలనీ సంక్షేమ సంఘాలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 – సుభాష్ నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ కి చెందిన నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో శిధిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్ పునఃనిర్మింప చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకయ్య, జనరల్ సెక్రెటరీ చెన్నయ్య, జాయింట్ సెక్రెటరీ బసవరాజ్, ట్రెజరర్ అహ్మద్, కమిటీ సభ్యులు నందు, రమేష్, లలిత, పరమేష్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

